టోర్నీ విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్సీ

క్రీడా స్ఫూర్తితో మెలగాలి

ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

కేశంపేట, ఫిబ్రవరి 12: క్రీడాకారులు పట్టుదల, అంకితభావంతోపాటు క్రీడా స్ఫూర్తితో మెలగాలని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి క్రికెట్ టోర్నీ ముగింపు వేడుకల్లో ఎమ్మెల్సీ పాల్గొని విజేతకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. దివంగత ఆకుల రుక్కమ్మ శ్రీరాములు జ్ఞాపకార్థం మండల స్థాయిలో టోర్నీ నిర్వహించడం అభినందనీయమని, నిర్వాహకుల సేవలను కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో అద్భుతమైన ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి కఠోర సాధన చేస్తే విజయం ఖాయమన్నారు. మన ప్రాంతం నుంచి యువకులు మండల స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం టోర్నీ విజేత కేశంపేట, రన్నర్ బొదునంపల్లి జట్లకు నగదుతోపాటు షీల్డ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ సురేందర్, మాజీ ఉప సర్పంచ్ మల్లయ్య, పాపిరెడ్డిగూడ మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బుజ్జిరాంచందర్‌నాయక్, పోమాల్‌పల్లి మాజీ సర్పంచ్ భూపాల్‌రెడ్డి, ఫైజాన్ ఖాన్, వెంకటేశ్, మహేశ్, భరత్, శివ, రామానుజరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెత్త సేకరణపై శిక్షణ తరగతులు

అవగాహన కల్పిస్తున్న సీడీవో హేమలత

తుర్కయాంజాల్, ఫిబ్రవరి 12: తడి, పొడి చెత్తపై అవగాహన కలిగి ఉండాలని సీడీవో హేమలత అన్నారు. సీడీఎంఏ, సీడీవో అధికారుల పర్యవేక్షణలో 8 మున్సిపాలిటీ అధికారులకు మున్సిపాలిటీ పరిధి బ్రాహ్మణపల్లి డీఆర్సీలో బుధవారం కంపోస్టింగ్, పొడి వనరుల కేంద్ర నిర్వహణపై నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆధునిక పద్ధతుల్లో ఘన వ్యర్థాల నిర్వహణ, కంపోస్టింగ్, చెత్త సేకరణ తదితర అంశాలపై అవగాహన కల్పించినట్టు తుర్కయాంజాల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వికారాబాద్, తాండూర్, పరిగి, సదాశివపేట, నారాయణఖేడ్, ఆందోల్-జోగిపేట, కొడంగల్, జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ

షాద్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 12: అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఫరూఖ్‌నగర్ మండలానికి సంబంధించిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఆడబిడ్డల కుటుంబాలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు ఆసరాగా నిలుస్తున్నాయన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాలు చేకూరులే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాలను అందే విధంగా చూడాలన్నారు. అనంతరం 168మందికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ పార్థసారథి, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్, ఎంపీడీవో బన్సీలాల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, నాయకులు

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

చెన్నయ్య, శ్రీకాంత్‌రెడ్డి, బస్వం, భార్గవ్‌కుమార్, జమృత్‌ఖాన్, మోహన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

పశువైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి

షాబాద్, ఫిబ్రవరి 12: పశువుల ఆరోగ్యంపై రైతులు జాగ్రత్తలు పాటించాలని రేగడిదోస్వాడ పశువైద్యాధికారి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బొబ్బిలిగామ గ్రామంలో ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. ఇందులో వంద పశువుల వరకు గర్భకోశ వ్యాధి నివారణ, నట్టల నివారణతో పాటు చూడి పరీక్షలు చేశారు. అనంతరం పశువులకు సంబంధించిన మందులను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో ఈ శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. పాల ఉత్పత్తిలో పోటీ పెట్టగా, అందులో అత్యధికంగా పాల ఉత్పత్తి చేపడుతున్న ఇద్దరు రైతులను లాటరీ ద్వారా ఎంపిక చేసి వారికి బహుమతులు అందించి నట్లు తెలిపారు. కార్యక్రమంలో గోపాలమిత్ర విద్యాసాగర్, వైద్యసిబ్బంది శ్రీనివాస్, కృష్ణమూర్తి, సుధాకర్ పాల్గొన్నారు.

రైతులకు బహుమతులు అందజేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి

ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ భరోసా

కడ్తాల్, ఫిబ్రవరి 12: మండలంలో కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ పార్టీ భరోసా కల్పిస్తుందని మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన తులసీదాసు అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు తులసీదాసు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి దశరథ్‌నాయక్, ఆనంద్, లక్ష్మీనర్సింహారెడ్డి ఐదు వేల చొప్పున రూ.15వేలు అందజేశారు. అదే విధంగా ముద్విన్‌లో చనిపోయిన వరికుప్పల నర్సమ్మ కుటుంబాన్ని దశరథ్‌నాయక్ పరామర్శించి, ట్రస్ట్ తరపున రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్య, బీఆర్ఎస్ కడ్తాల్, ముద్విన్ గ్రామాల అధ్యక్షుడు రామకృష్ణ, రాజు, నాయకులు శ్రీను, గణేశ్, రామచంద్రయ్య, జంగయ్య, రాజు, పర్వతాలు, కృష్ణ, అంజి, శ్రీకాంత్, రాజా, దాసు, శ్రీశైలం, నర్సింహ, సాయికృష్ణ, మహేశ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న దశరథ్‌నాయక్, ఆనంద్, లక్ష్మీనర్సింహారెడ్డి

అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్ సౌకర్యం

ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్లటౌన్, ఫిబ్రవరి 12: అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలో రూ.6కోట్లతో నిర్మించిన మోడ్రన్ ఆర్టీసీ బస్టాండ్‌ను ఎమ్మెల్యే కాలె యాదయ్య గ్రంథాలయ సంస్థ రంగారెడ్డి జిల్లా చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్, ఆర్ఎం శ్రీలత, డీఎం అరుణ, హెచ్.ఎం.డీ.ఏ. ఈడీ. అప్పారావు, చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బస్టాండ్‌లో రోజుకు 130 బస్సులు కొడంగల్, తాండూర్, వికారాబాద్, హైదరాబాద్, షాద్‌నగర్ నుంచి బస్సులు వస్తాయని అన్నారు. చేవెళ్లలో బస్సు డిపో కోసం స్థలం కేటాయిండం జరిగిందని, త్వరలో నిధులు మంజూరు చేయించడంతో పాటు నిర్మాణం చేస్తామన్నారు. అదే విధంగా సబర్ వన్ బస్సు కనకమామిడి గేట్ వరకు ఉందని, అక్కడి నుంచి చేవెళ్ల వరకు వర్తించే విధంగా చూడాలని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజశేఖర్‌కు సూచించారు. కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, గుడిమల్కాపూర్ డైరెక్టర్ పాండుయాదవ్, పామెన మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ముడిమ్యాల మాజీ సర్పంచ్ ప్రభాకర్, రావులపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్, పల్లుట్ల మాజీ సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ఆర్టీసీ సిబ్బంది పద్మా, రామస్వామి, నాయకులు రాములు, వరుణ్‌రెడ్డి ఉన్నారు.

చేవెళ్లలో ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

దౌర్జన్యం చేస్తే సహించేది లేదు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

మొయినాబాద్, ఫిబ్రవరి 12 : రాముడి పేరుతో దౌర్జన్యం చేస్తే సహించేది లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై ఆరు రోజుల క్రితం జరిగిన దాడిని తెలుసుకుని బుధవారం ఆయన పరామర్శించి దాడిని ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ భక్తులపై దాడి చేయడం హేయమైన చర్య అని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగరాజన్‌పై దాడి చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోలు రవీంద్రచారి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పర్వతాలు, రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ప్రభులింగం, మండల కార్యదర్శి శ్రీనివాస్, శంకర్‌పల్లి మండల కార్యదర్శి సుధీర్, చేవెళ్ల కార్యదర్శి సత్తిరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, నర్సింహారెడ్డి, సుధాకర్ గౌడ్, అంజయ్య, వెంకటయ్య, మల్లేశ్, రఘురాం, నారాయణ, మధు పాల్గొన్నారు.

వలంటీర్‌కు గౌరవ వేతనం

కొందుర్గు, ఫిబ్రవరి 12: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యా వలంటీర్‌గా పని చేస్తున్న సోనికి మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్ గౌరవ వేతనాన్ని అందజేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి నెలకు రూ3వేల చొప్పున మొత్తం రూ.27వేలను అందజేశారు. గౌరవ వేతనం అందజేయడంపట్ల సోని హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పరమేశ్వరి, ప్రియ రంజని, ప్రశాంతి, మౌనిక, నాయకులు జగదీశ్వర్‌గౌడ్, గోపాల్, రమేశ్, రాజుగౌడ్, నవీన్ పాల్గొన్నారు.

రహదారులపై చెత్త వేయవద్దు..

బడంగ్‌పేట, ఫిబ్రవరి 12 : బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పారిశుధ్యం లోపించకుండా చర్యలు తీసుకుంటున్నామని పారిశుధ్య విభాగం అధికారి వంకాయల యా దగిరి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. కాలనీలో డ్రైనేజీల సమస్య రా కుండా నిత్యం కాలనీలో పర్యటించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. చెత్తను రోడ్ల మీద వేయకుండా పర్యవేక్షణ చేపడుతున్నామని, ఎవరైనా రోడ్లమీద వేసినట్లయితే వారికి జరిమానా వేస్తున్నామని తెలిపారు. చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త ఆటోల్లోనే వేయాల ని విజ్ఞప్తి చేశారు. తడి, పొడి చెత్తను వేరుచేసి ఆటోలో వేయాలని అన్నారు. కాలనీల్లో తడి, పొడి చెత్తపై అవగాహ న కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కాలనీ అసోసియేషన్ వారు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. పారిశుధ్యంలోపిస్తే పలు సమస్యలు వస్తాయని అన్నారు. అన్ని కా లనీల్లో స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నామని పేర్కొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు

బడంగ్‌పేట, ఫిబ్రవరి 12 : బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 32 డివిజన్లలో ఎక్కడ అక్రమ నిర్మాణాలు చేపట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స రస్వతి హెచ్చరించారు. ఇప్పటికే అక్రమ ని ర్మాణాలకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. నోటీసులకు కొంత గడువు ఇచ్చామని ఆమె పేర్కొన్నారు. ఇండ్ల నిర్మాణం కోసం అనుమతి తీసుకోవాలని కోరారు.

గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ నేత పట్నం అవినాశ్‌రెడ్డి

24 నుంచి నియోజకవర్గస్థాయి క్రీడాపోటీలు

బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పట్నం అవినాశ్‌రెడ్డి

షాబాద్, ఫిబ్రవరి 12: గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల కేంద్రంలోని పీఆర్ఆర్ స్టేడియంలో పార్టీ శ్రేణులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. తమ తండ్రి దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ప్రతి ఏడాది జిల్లాస్థాయి క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 24వ తేదీన క్రీడాపోటీలు ప్రారంభించనున్నట్లు చెప్పారు. విజేతలకు మొదటి బహుమతి రూ.2లక్షలు, రెండో బహుమతి రూ.లక్ష నగదుతో పాటు జ్ఞాపికలను అందించనున్నట్లు తెలిపారు. అదే విధంగా వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.30వేలు, రెండో బహుమతి రూ.15వేలు అందిస్తామన్నారు. చేవెళ్ల, మొయినాబాద్, శంకర్‌పల్లి, నవాబుపేట మండలాల నుంచి ఒక్కో మండలానికి నాలుగు టీమ్‌లను తీసుకోనున్నట్లు చెప్పారు. ఈ నెల 21వ తేదీలోపు ఆయా జట్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఎలాంటి ఎంట్రీ ఫీజు లేదని, ఉచిత భోజన సదుపాయం కల్పించనున్నట్లు చెప్పారు. 98497 11579/ 9949086569 సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కేశంపేట, ఫిబ్రవరి 12: కేశంపేట మండల కేంద్రానికి చెందిన బింగి చెన్నయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న భారత్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు రమణగౌడ్ సోదరుడు పాండుగౌడ్ ద్వారా బుధవారం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన తలసాని పవన్‌కుమార్‌రెడ్డి రూ.3వేలు, మాజీ జెడ్పీటీసీ విశాలశ్రావణ్‌రెడ్డి రూ.5వేలు అందజేశారు. వారి వెంట హరికిషన్‌రెడ్డి, గంజాయి జంగయ్య, ఆంజనేయులు, యాదయ్య, జాన్, రవికుమార్, బంగరయ్య, ప్రశాంత్, కృష్ణయ్య, పెంటయ్య, మల్లేశ్, రమేశ్, రామచంద్రయ్య, గణేశ్, శ్రీధర్, అన్నయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కడ్తాల్ మండల ఓటర్ల జాబితా విడుదల

మండలంలో 34,546 మంది ఓటర్లు

ఓటరు జాబితాను విడుదల చేస్తున్న ఎంపీడీవో సుజాత

కడ్తాల్, ఫిబ్రవరి 12: కడ్తాల్ మండలానికి సంబంధించిన ఓటరు జాబితాను బుధవారం ఎంపీడీవో సుజాత విడుదల చేశారు. మండలంలోని 10 ఎంపీటీసీల పరిధిలో మొత్తం 34,546 ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. కడ్తాల్-1 ఎంపీటీసీ పరిధిలో 3,575, కడ్తాల్-2 ఎంపీటీసీ పరిధిలో 3,601, చరికొండ ఎంపీటీసీ పరిధిలో 3,772, ముద్విన్ ఎంపీటీసీ పరిధిలో 3,231, ఏక్వాయిపల్లి ఎంపీటీసీ పరిధిలో 2,774, కర్కల్‌పహాడ్ ఎంపీటీసీ పరిధిలో 3,578, మైసిగండి ఎంపీటీసీ పరిధిలో 4,294, చల్లంపల్లి ఎంపీటీసీ పరిధిలో 3,787, సాలార్‌పూర్ ఎంపీటీసీ పరిధిలో 2,003, రావిచేడ్ ఎంపీటీసీ పరిధిలో 3,931 ఓటర్లు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. జడ్పీటీసీ, ఎంపీటీసీల ఎన్నికల నిర్వహణకు మండలంలో 60 పోలింగ్ కేంద్రాలు, సర్పంచ్‌ల ఎన్నికల నిర్వహణకు 210 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాలు, జాబితాపై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

నందిగామ గ్రామానికి చెందిన దాసరి రమేశ్ కొంత కాలంగా క్యాన్సర్‌తో బాధపడుతుండగా, ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న యువ నాయకుడు సదర్ శ్రీనుయాదవ్ బాధితుడికి ఆర్థిక సాయం చేశారు.

- నంది గామ, ఫిబ్రవరి 12

ఆంజనేయస్వామి ఆలయంలో చోరీ

హుండీ పగులగొట్టి నగదు ఎత్తుకెళ్లిన దుండగులు

కొత్తూరు, ఫిబ్రవరి 12: మున్సిపాలిటీ పరిధిలోని విజయలక్ష్మి బస్టాప్ వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం రాత్రి దుండగులు హుండీ పగులగొట్టి నగదు తీసుకెళ్లారు. అందులో రూ. 30 వేల వరకు నగదు ఉన్నాయని ఆలయ నిర్వాహకులు వివరించారు. దొంగలను త్వరగా పట్టుకోవాలని వారు కోరారు.

ఆలయంలో పగులగొట్టిన హుండీ

ఘనంగా యూనియన్ ఆవిర్భావం

ఆమనగల్లు, ఫిబ్రవరి 12: 75 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యుత్ శాఖ ఉద్యోగుల యూనియన్ ఆవిర్భావం బుధవారం ఘనంగా జరిగింది. పట్టణంలోని సబ్ డివిజన్ కార్యాలయం ఎదుట యూనియన్ జెండాను ఎగురవేశారు. అనంతరం పటాకులు కాల్చి కార్మికులు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రమేశ్, డివిజన్ అడిషనల్ సెక్రటరీ లక్ష్మణ్ సబ్ డివిజన్ నాయకులు అశోక్, శ్రీనివాస్, భానుప్రకాశ్, ప్రభుదాస్, దేవిలాల్, వెంకటయ్య, మోజాం, వెంకటేశ్, విజయ్ ఉన్నారు.

వేడుకల్లో పాల్గొన్న కార్మిక నాయకులు

ఆరోగ్య సేవలు భేష్

ఎస్‌బీపల్లి సబ్ సెంటర్‌ను వర్చువల్‌గా సమీక్షించిన జాతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థ

కొత్తూరు, ఫిబ్రవరి 12: ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య సేవలు ఎస్‌పల్లి సబ్‌సెంటర్‌లో బాగా నిర్వహిస్తున్నారని జాతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థ కితాబునిచ్చింది. ఎస్‌బీపల్లి సబ్‌సెంటర్‌ను బుధవారం వర్చువల్‌గా జాతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థ సమీక్షించింది. ఈ సబ్‌సెంటర్‌లో సోమవారం- యువ క్లీనిక్, మంగళవారం - ఏఎన్‌సీ క్లీనిక్, బుధవారం- పిల్లల టీకాలు, గురువారం వయోవృద్ధుల క్లీనిక్, శుక్రవారం- ప్రై డ్రై డే, శనివారం పిల్లల టీకాలు కార్యక్రమాలను సబ్ సెంటర్‌లో పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌బీ అధికారి డా. రామ్‌నాయక్, ఏఎన్ఎం దుర్గా, సుజాత, ఆశలు నిర్వహిస్తున్నారు. వీరు నిర్వహించే కార్యక్రమాలను రాష్ట్రస్థాయి ఎన్క్వాస్ (ఎన్‌క్యూఏఎస్) టీ, జిల్లా ఎన్క్వాస్ టీంలు పరిశీలించాయి. ఈ కార్యక్రమాలను జాతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థ వర్చువల్‌గా పరిశీలిస్తున్న సమయంలో జిల్లా వైద్యాధికారి డా. వెంకటేశ్వర్‌రావు అకస్మాత్తుగా సందర్శించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రావు ఎస్‌బీపల్లి సబ్‌సెంటర్‌లో జరుగుతున్న సేవల గురించి వివరించారు. ఇక్కడ సిబ్బంది పనితీరు బాగుందన్నారు. అలాగే ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం జాతీయ ప్రమాణాల సంస్థ సర్టిఫికెట్ పొందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. డా. షకీలా మాట్లాడుతూ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. కార్యక్రమంలో డా. హరికిషన్, ఎంఎల్‌హెచ్‌పీ అధికారులు రామునాయక్, సరిత, రాష్ట్రస్థాయి ఎన్‌క్వాస్ టీం కన్సల్టెంట్ వినయ్, జిల్లా ఎంక్వస్ టీం కన్సల్టెంట్ రాము, డీపీఎంవో అక్రమ్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, సీఎంవో నగేవ్, హెల్త్ సూపర్‌వైజర్ అనసూయ, ఫార్మాసిస్ట్ శ్రీనివాస్‌రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ శివకుమార్, డీఈవో నీరజ, ఏఎన్ఎంలు దుర్గ, సుజాత, ఆశలు పాల్గొన్నారు.

ఎస్‌బీపల్లి సబ్ సెంటర్ సిబ్బందితో జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్‌రావు

అక్రమ మట్టి తవ్వకాలు ఆపాలి

అక్రమ మట్టి తవ్వకాలపై తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న రైతు

కేశంపేట, ఫిబ్రవరి 12: మండల పరిధిలోని సంగెం గ్రామంలోని అసైన్డ్ పట్టా భూమిలో కొనసాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ మీర్ ఆజంఅలీకి సలీమా అనే రైతు ఫిర్యాదు చేశారు. సంగెం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 220/10/2లో ప్రభుత్వం సలీమా కుటుంబ సభ్యులతోపాటు దాయాదులకు 1.20ఎకరాల భూమిని అసైన్డ్ చేసిందని, అందులో భాగంగా పరిష్కారం కాకుండా కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టిని తవ్వి పట్టా భూముల్లో పోసుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమకు అసైన్డ్ చేసిన భూమిలోనుంచి మట్టి తరలివెళ్లడంపై ప్రశ్నిస్తే తమకు అన్ని అనుమతులు ఉన్నాయని బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయారు. ఈ విషయమై తగిన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

రాగి అంబలి కేంద్రం ప్రారంభం

కడ్తాల్, ఫిబ్రవరి 12: రాగి జావలో ఆరోగ్యాన్ని పెంపొందించే అనేక పోషకాలు ఉన్నాయని, నిత్యం రాగి జావ తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కోటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో డాక్టర్ దామోదర్‌రెడ్డి మనవరాలు అశికారెడ్డి జన్మదినం సందర్భంగా, రాగి జావ కేంద్రాన్ని క్లబ్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజల మేలు కోసం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాగి అంబలిని కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎల్‌సీఎఫ్ కోఆర్డినేటర్ చెన్నకిషన్‌రెడ్డి, జోన్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, రీజియన్ చైర్మన్ శ్రీను, క్లబ్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, కార్యదర్శి మహేశ్, కోశాధికారి నర్సింహ, జిల్లా చైర్మన్ రమేశ్‌బాబు, సభ్యులు ఓంకారం, లింగయ్య, సునంద, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా, శ్రీను, వెంకటేశ్, సత్యం, జనార్ధన్‌రెడ్డి, వేణుగోపాల్, రాజేందర్‌యాదవ్, జహంగీర్‌అలీ, అంజయ్య, అంజిరెడ్డి, బీచ్యానాయక్, పీఆర్వో పాషా పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లకు మరమ్మతులు

పెద్దఅంబర్‌పేట, ఫిబ్రవరి 12: మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారంలోని హైమాస్ట్ లైట్లు వెలగడం లేదంటూ 'హైమాస్ట్ వెలగదు.. చీకటి తొలగదు' శీర్షికన వచ్చిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. బుధవారం హైమాస్ట్ లైట్లకు మరమ్మతులు చేశారు. దీంతో చీకట్లు తొలగి వెలుగులు నిండాయి.

నిందితులను కఠినంగా శిక్షించాలి

కొత్తూరు, ఫిబ్రవరి 12: ఆంజనేయస్వామి ఆలయంలో చోరీకి పాల్పడిన దొంగలను కఠినంగా శిక్షించాలని బజరంగదళ్ మండల సంయోజక్ శివకుమార్‌చారి డిమాండ్ చేశారు. బుధవారం ఆంజనేయస్వామి ఆలయాన్ని బజరంగదళ్ నాయకులు సందర్శించారు. కార్యక్రమంలో శేఖర్‌గౌడ్, నరేశ్‌చారి, మురళీగౌడ్, సందీప్ సింగ్, రాంజీకుమార్ పాల్గొన్నారు.